


## శ్రీవారి సన్నిధిలో పువ్వాడ కుటుంబం

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 21, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది
# సమస్యలు పరిష్కరించాలి

### ఈ నెల 22న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు

### జయప్రదం చేయండి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పిలుపు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి),అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో (యు.ఆర్.యస్) పనిచేయుచున్న, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మినిమం బేసిక్ పే ఇవ్వాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం మే 22న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నా లను జయప్రదం చేయాలని నర్సిరెడ్డి పిలుపుని చ్చారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ భవన్ లో జిల్లా అధ్యక్షులు జీవీ.నాగమల్లేశ్వరరావు అధ్యక్ష తన




జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ కెజిబివి మరియు యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న యస్ఓలు, సిఆర్టిలు మిగతా 2లో..



### జీవో 59 ద్వారా క్రమబద్ధీకరణ ప్రక్రియ
# సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- జలగం నగర్, జవహర్ నగర్, ద్వారాకాపుడి కాలనీల్లో పర్యటన



**ఖమ్మం, మే 20-కెరటం న్యూస్:**

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి జీవో 59 ద్వారా ప్రభుత్వం చేపట్టిన క్రమబద్ధీకరణ ప్రక్రియను మిగతా 2లో..




### నిలకడగా భట్టి విక్రమార్క
# ఆరోగ్యం

- సాధారణ స్థితికి బీపీ, షుగర్ లెవెల్స్
- ఇంకా తక్కువగానే ఫ్లూయిడ్స్
- మరో రోజు విశ్రాంతి అవసరం అని చెప్పిన డాక్టర్లు



## కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బంది

# సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మరియు ఇతర సిబ్బందికి బేసిక్ పే వర్తింపజేయాలని, అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని, అధికారుల వేధింపులు ఆపాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, నెల మొదటి తేదీన వేతనం చెల్లించాలని, కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 14 కేజీబీవీలు మరియు యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ మే 22న జిల్లా కలెక్టరేట్ ఖమ్మం వద్ద జరిగే ధర్నాకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ముందుగా పుచ్చలపల్లి .సుందరయ్య వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు షేక్. మహబూబ్ అలీ, బండి. నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు, బుర్రి. వెంకన్న, షమీ, రంజాన్, వి. వి. రామారావు, శ్రీకాంత్ ,సురేష్, బానోత్. రాందాస్ ,నాగూర్ వలీ, ఉద్దండు షరీఫ్, కోటేశ్వరరావు, నరసింహారావు, మంగీలాల్, రామకృష్ణ, శ్రీనివాసరావు, పూర్వ ప్రధాన కార్యదర్శి నెల్లూరి. వీరబాబు, కళ్యాణం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో పువ్వాడ కుటుంబం

వనం నాగయ్య, కెరటం న్యూస్

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో శ్రీవారిని దర్శించుకుని మంత్రి పువ్వాడ మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు వేదపండితులు ఆశీర్వచనం అందించగా, టీటీడీ ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను, పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం మంత్రి అజయ్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలు ప్రగతిపథంలో నడవాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ గారు దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తారని ఆయన నాయకత్వాన్ని యావత్ దేశం కోరుకుంటున్నదని మంత్రి అజయ్ గారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశవ్యాప్తంగా అమలవ్వాలని సహజ వనరులతో తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ గారు అభివృద్ధి చేశారని మంత్రి పువ్వాడ తెలిపారు.

# సీపీఎం సీనియర్ నేత వీరబాబు మృతి

## తమ్మినేని నివాళి

నేలకొండపల్లి, మే 20 -కెరటం న్యూస్



మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు బొడ్డు వీరబాబు(60) శుక్రవారం రాత్రి మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరబాబుకు భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ బొడ్డు వీరబాబు సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నేడు ఆయన ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. ఆయన తండ్రి అనాసాగరం గ్రామ మొట్టమొదటి సిపిఎం సర్పంచిగా పదవి చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో పాటు పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న వీరబాబు ఆయన బాటలోనే పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన గునుగుంట్ల కోటమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కోటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, గ్రామ శాఖ కార్యదర్శులు మధుసూదన్ రావు, బొడ్డు మధు, పాపినేని వెంకటేశ్వర్లు, గడిపూడి వెంకటేశ్వర్లు, బొడ్డు పుల్లారావు, గొడవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిలకడగా భట్టి విక్రమార్క

# ఆరోగ్యం

వనం నాగయ్య-కెరటం న్యూస్

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భమగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చెర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండలం రుక్కంపల్లి గ్రామంలో స్వల్ప అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో స్వల్ప అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను ఈ రోజు కూడా పరీక్షించిన డాక్టర్ వినోద్ కుమార్ గౌడ్. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, బీపీ, షుగర్ లెవెల్స్ సాధారణ స్థాయిలో ఉన్నాయని చెప్పారు. అయితే ఫ్లూయిడ్స్ ఇంకా సాధారణ స్థితికి చేరలేదని.. అందువల్ల మరో రోజు విశ్రాంతి అవసరం అని చెప్పారు. ఈ కారణం వల్క రేపు అంటే ఆదివారం కూడా పాదయాత్రకు విరామం ప్రకటించడం జరిగింది.

## జీవో 59 ద్వారా క్రమబద్ధీకరణ ప్రక్రియ

# సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ సత్తుపల్లి లోని జలగం నగర్, జవహర్ నగర్, ద్వారాకాపుడి కాలనీల్లో పర్యటించి, జీవో 59 దరఖాస్తుదారులకు డిమాండ్ చెల్లింపుపై అవగాహన కల్పించారు. క్రమబద్ధీకరణ తో చేకూరే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని కోల్పోతే నష్టపోతారని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవో 59 క్రింద కల్లూరు డివిజన్ లో 1,361 దరఖాస్తులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఇట్టి దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ చేసి, పట్టాలు జారికిగాను ప్రభుత్వ కనీస భూ ధర చెల్లింపుకు డిమాండ్ జారిచేయుట జరిగినదని ఆయన అన్నారు. డిమాండ్ మేరకు చెల్లింపులు చేసి, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి క్రమబద్ధీకరణ చేసి, పట్టాల జారిచేయుట జరుగుతుందన్నారు. క్రమబద్ధీకరణతో సర్వ హక్కులు వస్తాయన్నారు. బ్యాంకర్లు నిర్మాణాలు తదితర అవసరాలకు ఋణాలు అందజేస్తారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి డిమాండ్ చెల్లింపుపై అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్లు సంయుక్తంగా క్షేత్ర సందర్శన చేయాలని, డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై తగు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, కమీషనర్ సుజాత, ఎంపిడిఓ సుభాషిణి, అధికారులు తదితరులు ఉన్నారు.



## టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా

# కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ ల ఆదేశం మేరకు గత మూడు రోజులు గా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్. అఫ్జల్ హసన్, ఆర్. వి. ఎస్. సాగర్ ల అధ్యక్షతన అన్ని ప్రభుత్వ శాఖలలో విస్తృతంగా ఉద్యోగుల సభ్యత్వ నమోదు కొనసాగుతోంది. ఈ సందర్భంగా షేక్. అఫ్జల్ హసన్, ఆర్. వి. ఎస్. సాగర్ లు మాట్లాడుతూ సభ్యత్వ నమోదుకు ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనడం జిల్లా చరిత్రలో మొదటి సారి అని అన్నారు. అన్ని శాఖలలో ఉన్న ఉద్యోగులు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు తీసుకోవడం పట్ల సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభ్యత్వ నమోదులో అన్ని యూనిట్, ఫోరమ్ ల అధ్యక్ష, కార్యదర్శులు మరియు జిల్లా బాధ్యులు, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు బాధ్యతగా తీసుకుని సభ్యత్వ నమోదుకు సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదును విజయవంతం గా నిర్వహిస్తున్న యూనిట్ ,ఫోరమ్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసిన జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్. ఈ కార్యక్రమం విజయ వంతం గా నిర్వహించటానికి కృషి చేస్తున్న జిల్లా కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను ,రాష్ట్ర కార్యదర్శి జీ ఎస్ ప్రసాద్ రావు ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ,ఉపాధ్యక్షులు ఎండీ మజీద్ ,కోశాధికారి భాగం పవన్ ,మహిళ విభాగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాబాసు జ్యోతి ,ఈ స్వప్న, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నాగుల్ మీరా ,కట్టా నవీన్ ,సాయి శిరిణ్మయి , సూర్యం ,వెంకట్రెడ్డి ,నిర్మల ,లవన్ ,రవీందర్ ,స్వప్న ,రాజేష్,సుదర్షన్ ,మల్లారెడ్డి ,వజీరుద్దీన్ ,సవర్జన్ పాల్ ,విజయ్ ప్రకాష్,కృష్ణ ,అన్ని ఫోరమ్ ల అధ్యక్ష కార్యదర్శులకు జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ అభినందనలు తెలిపారు.



# నిరంతర స్ఫూర్తి ప్రధాత సుందరయ్య





## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

### సుందరయ్య ఆశయాల సాధనకై ఉద్యమిస్తామని నినాదిస్తూ భారీ ప్రదర్శన

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం: మార్క్సిస్టు గా అన్ని కొణాలలో ఆదర్శ వంతమైన జీవితం గడిపిన సుందరయ్య నేటి తరానికి నిరంతర స్ఫూర్తి ప్రధాత అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక సిపిఎం త్రీ టౌన్ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్థంతి కార్యక్రమం కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంపై పార్టీ జెండా ను యర్రా శ్రీకాంత్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి గాంధీ చౌక్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ బాల్యంలో వివక్షత పైన పోరాడడంలో, సంఘాలు నిర్మించడంలో, కార్మిక కూలి పోరాటాలు జరపడంలో, దక్షిణ భారతదేశమంతటా పార్టీని నిర్మించడంలోనూ, తన యావదాస్తిని పేద ప్రజలకు దానం చేయడంలోనూ, పార్టీలో చీలిక ఏర్పడిన సందర్భంగా సరైన మార్క్సిస్టు దృక్పథంతో పార్టీని నిలబడడంలోనూ, అసెంబ్లీలోనూ పార్లమెంటులోనూ అత్యున్నత ప్రమాణాలతో ప్రజా సమస్యల పట్ల చర్చలు చేయడంలోనూ, తన వ్యక్తిగత జీవితంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించడంలోనూ, సమస్యల పట్ల నికరమైన అధ్యయనంతోనూ, ఆడంబరాలు లేకుండా నిరాడంబర జీవితాన్ని గడపడంలోనూ, ప్రతిపక్షాలు సైతం గర్వించ తగ్గిస్తాయిలో తన జీవితంలో అన్ని కోణాలలో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి నిరంతర స్ఫూర్తి ప్రదాత అని ఆయన కొనియాడారు. పార్టీని వర్గదృష్టితో నిరంతరం ముందుకు తీసుకెళ్లడానికి సుందరయ్య స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తుశాకుల లింగయ్య, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ సైదులు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకటరావు, కార్యదర్శివర్గ సభ్యులు బండారు వీరబాబు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, షేక్ ఇమామ్ మండల నాయకులు రంగు హనుమంత చారి, నాయిని నరసింహారావు, గబ్బెటి పుల్లయ్య, చీకటి మల్ల శ్రీను, షేక్ ఖాసిం, నాయకులు జీవి చౌదరి, జి పున్నయ్య, భూక్య సుభద్ర, హెచ్ పేరయ్య, మీనాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లి కూతురుకు చీర పెట్టి, కళ్యాణలక్ష్మి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సండ్ర

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గౌతమ్

సత్తుపల్లి, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి లోని మాధురి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్, రూరల్ మండలాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు పేద ఇంటి ఆడబిడ్డల పెళ్ళికానుక రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి చెక్కులను చెక్కులతోపాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారి సొంత ఖర్చులతో పెళ్లికూతురుకు పెళ్లి కానుకగా చీరను బహుకరించి, 1,00,116 రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కును జిల్లా కలెక్టర్ గౌతమ్ గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడోవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



వైరా, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రం లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏల ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ ప్రకటించడం పట్ల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వీఆర్ఏల సంఘం పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి కెసిఆర్ వీఆర్ఏల ఉద్యోగుల కు రెగ్యులరైజేషన్ ప్రకటించడం అరసనీయమని అన్నారు వీఆర్ఏలు ఎన్నో దశాబ్దాల కాలంగా తక్కువ వేతనాలతో పని చేస్తూ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు అలాంటి ఉద్యోగులకు ప్రభుత్వ వేతనాలు సంక్షేమ పథకాలు అందించాలని గత కొన్ని నెలల క్రితం 80 రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టటం వలన ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం ప్రకటించటం అభినందనీయమని అన్నారు వీఆర్ఏలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు వీఆర్ఏలు పాల్గొన్నారు.



## తెలంగాణ లో బిజేపి రాదు.. బిఆర్ఎస్ ఉండదు

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### ఖమ్మం రూరల్ మండలంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు నేతృత్వంలో జోరుగా హాథ్ సే హాథ్ జోడో యాత్ర

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

దేశ ప్రజల అందరికి సమానమైన హక్కు,ఆత్మగౌరవాన్ని కల్పించిన భారత రాజ్యంగానికి కేంద్రంలోని బిజెపి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఫైర్ అయ్యారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వారా భారత రాజ్యాంగాన్ని రూపొందించకుంటే ఇప్పుడు దేశంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి ఉండేది కాదన్నారు. శనివారం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోన్నెకళ్ళు గ్రామంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యాన్ని, విభజన రాజకీయాలతో దేశంలో రాజకీయ లబ్ధి పొందాలని మతం పేరిట బిజెపి చేస్తున్న దుశ్చర్యలను వివరించారు.ఆనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

## భద్రయ్య భౌతికకాయానికి వద్దిరాజు వంశస్తుల ఘన నివాళి

### భద్రయ్య సతీమణి,పిల్లల్ని ఓదార్చిన ఎంపీ రవిచంద్ర, వద్దిరాజు వంశస్తులు

### కంటతడి పెట్టిన ఎంపీ రవిచంద్ర, వద్దిరాజు కుటుంబీకులు

### నెల్లికుదురు మండలం రావిరాలలో విషాదచ్ఛాయలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



తమ సన్నిహితుడు, సమీప బంధువు గోరంట్ల భద్రయ్య భౌతికకాయానికి వద్దిరాజు వంశస్తులు, బంధుమిత్రులు ఘన నివాళులర్పించారు.ఆయన పార్థివదేహాన్ని చూసి ఎంపీ రవిచంద్ర, వద్దిరాజు వంశస్తులు కంటతడి పెట్టారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న భద్రయ్య సతీమణి లక్ష్మి, కూతురు శాలిని, కుమారుడు రాహుల్, కుటుంబ సభ్యులను ఎంపీ రవిచంద్ర, వద్దిరాజు కుటుంబీకులు ఓదార్చారు. తాము అన్ని విధాలా అండగా ఉంటామని వారికి అభయమిచ్చారు. తమిళనాడు లోని కృష్ణగిరి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృత్యువాత పడ్డారు. ఆ సమయంలో అక్కడే ఉన్న భద్రి ఆప్తమిత్రుడు వేం రాంచంద్రారెడ్డి నిశ్చేష్టుడయ్యారు. పోలీసుల విచారణ, పోస్టుమార్టం ముగిశాక భద్రి భౌతిక కాయాన్ని రాంచంద్రారెడ్డి శనివారం ఉదయం ఆయన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాలకు అంబులెన్సులో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రావిరాలలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి, గ్రామమంతా శోకసముద్రమైంది. ఆయన భౌతికకాయానికి వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిరమ్మ, వద్దిరాజు రవిచంద్ర- విజయలక్ష్మి, వద్దిరాజు చిన్న వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరీ, వద్దిరాజు మోహన్-వాసవి, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు-పద్మ,వద్దిరాజు రమేష్, వద్దిరాజు శ్రీనివాస్,శీలం సత్యనారాయణ-లక్ష్మి,వారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే,మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ బానోతు నెహ్రూ రాథోడ్,కాంగ్రెస్ నాయకుడు గంటా సంజీవరెడ్డి, ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్, సీనియర్ జర్నలిస్టులు ఆకుతోట ఆదినారాయణ,కట్టా రాఘవేందర్,మున్నూరుకాపు ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తం,ఆకుల రజిత్,పారా నాగేశ్వరరావు,ఆకుల గాంధీ,తీగల విజయ్,రాపర్తి రాజా,గుండ్లపల్లి శేషగిరిరావు,చందా గోపి,గోలెపు గణేష్ నాయుడు, నానబాల హరీష్,బోయన కార్తీక్,జెన్నాయికోడే జగన్మోహన్, గౌరిశెట్టి వినోద్,భద్రి సన్నిహితులు జల్లెల శ్రీనివాస్ యాదవ్,ఎస్ఐ రమేష్, వేముల శ్రీనివాస్ రెడ్డి,యాకుబ్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్స్ మర్రి రంగారావు,ధీకొండ వెంకన్న గౌడ్, ఇనుగుర్తి సర్పంచ్ రాంమూర్తి తదితరులు ఘన నివాళు లర్పించారు.వందలాది మంది అశ్రునయనాలు, డప్పు చప్పుళ్ల మధ్య అంతిమయాత్ర కొనసాగింది, భద్రి కుమారుడు రాహుల్ అంతిమ సంస్కారాలు నిర్వహించి చితికి నిప్పంటించారు.

## నేడే ఖమ్మంలో పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఖమ్మం నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీ-నన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 21న ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ వెనుక గల ఖాళీ స్థలంలో జరిగే ఈ సమ్మేళనానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. కావున ఖమ్మం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు వేలాదిగా తరలివచ్చి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# చరితార్ధుడు మంత్రి అజయ్

## కృతజ్ఞత సభను జయప్రదం చేయండి

### ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జర్నలిస్టుల 20 సంవత్సరాల కలను నెరవేర్చిన చారితర్దుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ఇప్పటి తెలంగాణలోనూ ఏ మంత్రి సాధించలేని ఘనతను ఆయన సాధించారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) సమావేశం శనివారం ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23 ఎకరాలను కేటాయింపజేయడమే కాకుండా మంత్రి వర్గ సమావేశంలో ఆమోదింపజేయడం వెనక మంత్రి అజయ్ అవిరళ కృషి, పట్టుదల దాగి ఉన్నాయన్నారు. ఆయన శాసన సభ్యునిగా అయిన నాటి నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచనతో కృషి చేశారన్నారు. జర్నలిస్టులతో సన్నిహితంగా ఉంటూ వారి




ఇబ్బందులను తెలుసుకుని వారికి బాసటగా నిలవడం పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. జర్నలిస్టు సమాజానికి ఇండ్ల స్థలాలను సమకూర్చిన మంత్రి అజయ్కు కృతజ్ఞతలు తెలిపి సత్కరించడం కోసం ఈనెల 21న ఆదివారం సాయత్రం నాలుగు గంటలకు జెడ్పి సమావేశ మందిరంలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేసినట్లు రాంనారాయణ తెలిపారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇండ్ల స్థలాల సాధన కోసం టియుడబ్ల్యూజె (ఐజెయు) వివిధ రూపాలలో ఆందోళనలు నిర్వహిస్తూ వచ్చిందన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలం అందాలన్నదే టియుడబ్ల్యూజె (ఐజెయు) లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, యూనియన్ జిల్లా నాయకులు మోహినుద్దీన్, నలజాల వెంకట్రావు, వై. మాధవరావు, తాళ్లూరి మురళి, జనార్ధనాచారి, నామ పురుషోత్తం, బసవేశ్వరరావు, వాసు, భూపాల్, మహేందర్, అయ్యప్ప, కమటం శ్రీను, మేడి రమేష్, భవానిసింగ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో కాంగ్రెస్ కు పూర్వ వైభవం

### అప్పుడు వైఎస్.. నేడు భట్టి మే 18న అస్వస్థత గురవ్వడం యాధృచ్ఛికం : మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు

రుక్కంపల్లి నుండి కెరటం న్యూస్ ప్రతినిధి



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్ర రావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చెర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండలం రుక్కంపల్లి వద్ద అస్వస్థతతో విశ్రాంతి తీసుకుంటున్న జననాయకుడు భట్టి విక్రమార్కను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2003లో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పవిత్రమైన పాదయాత్ర తరహాలోనే తెలంగాణలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నేడు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహిస్తున్నారని చెప్పారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తుందన్నారు.



## వైరా రిజర్వాయర్ కుడి ఎడమ కాలువలలకు మరమ్మతు చేయాలి

### సిపిఐమండల కార్యదర్శి యామాల గోపాలరావు

వైరా, కెరటం న్యూస్

వైరా రిజర్వాయర్ లాకు లు నిర్మించి వంద సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి మరమత్తులకు నోచుకోలేదని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి యామాల గోపాలరావు అన్నారు. శనివారం వైరా రిజర్వాయర్ లాకు లను సిపిఐ నాయకులు సందర్శించి మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం అప్పటి టెక్నాలజీతో నిర్మించిన లాకులను నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎలాంటి మరమతులకు నోచుకోకుండా స్టక్ అయ్యి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న లాకులు మన వైరా రిజర్వాయర్ కుడి ఎడమ కాలువల కు ఉన్నాయని ఈ రెండు కాలువల కింద ఉన్న రైతులు సరియైన సమయానికి నీళ్లు అందక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని రైతాంగం వాపోతున్నది ,ఇప్పటికైనా ఐబీ అధికారులు లాకులను పర్యవేక్షించి నూతన టెక్నాలజీతో కొత్త లాకులను నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యమల గోపాలరావు అన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించించుకున్న బాణోత్ మదన్ లాల్ దంపతులు

వైరా, కెరటం న్యూస్



వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ మంజుల దంపతులు శనివారం తిరుపతి లో వెంకటేశ్వర స్వామి ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని పూజలు నిర్వహించారు. కొడుకు మృగేందర్ లాల్ ఐఏఎస్ కోడలు శ్వేతా సుమన్ ఐఏఎస్ మరియు మదన్ లాల్ గారి అన్న కుమారుడు రవి తో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రజలందరూ చల్లగా ఉండాలని భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని అందించాలని భానోత్ మదన్ లాల్ మంజుల దంపతులు పూజలు నిర్వహించారు.

## సుతారిల కూలీ రేట్ల ఏకపక్ష నిర్ణయాన్ని ఖండించిన ఖమ్మం సిటీ గృహ నిర్మాణదారులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం సిటీ గృహ నిర్మాణదారులు మనోరమ శ్రీనివాస్ మరియు ఇతర గృహ నిర్మాణదారులు మాట్లాడుతూ ఖమ్మంలో సుతారి యూనియన్ వారు ఈ నెల 15 తేదీన వారి యొక్క కూలీ రేట్లను ఏకపక్షంగా 25% కూలి రేట్లను పెంచి గృహ నిర్మాణదారులు మీద వేయడాన్ని తీవ్రంగా ఖండించారు . ఇప్పటికే గృహనిర్మాణ సామాగ్రి ధరలు పెరగటం వల్ల ఇంటి నిర్మాణం ఒక కలలాగా మిగిలిపోయిందని , వాటితో పాటుగా వీరు కూడా రేట్లు అధికంగా పెంచటం వలన సొంత ఇంటి నిర్మాణం చేసుకోవటం భారంగా మారిపోయింది అని అన్నారు . పేరుకే సుతారీలు 8 గంటలు పని విధానం మన దగ్గర అసలు అమలు కావడంలేదని అన్నారు . ఎక్కువలో ఎక్కువ 6 గంటల నుండి 6.30 గంటల వరకు మాత్రమే పని చేయుచున్నారు . ఇట్టి విషయంలో సంఘాలు ఎటువంటి చర్యలు తీసుకోకుండా పని గంటలు పెంచటం లేదన్నారు . ఈ సమయంలో మన ఖమ్మం పట్టణములో ఉన్నటువంటి నిర్మాణదారుల అసోసియేషన్ వారు చేయుచున్నటువంటి సమ్మెకు అందరమూ సహకరించవలసిన అవసరం ఎంతైన మన అందరిపై ఉన్నది పేర్కొన్నారు . ఇప్పుడు సుతారీలు సమ్మె చేసి పెంచటం దీని తరువాత వడ్డెర పనివారు , పెయింటర్ , కరెంట్ పనివారు , వాటర్ లైన్వారు , శానిటరీవారు , రాడ్ బెండర్ మరియు సెంట్రింగ్ పనివారు అందరూ ఎవరికి వారు వారి ఇష్టానుసారంగా ధరలు పెంచి మపై అధిక భారం వెయ్యడం సరైనది కాదన్నారు . దీన్ని గృహ నిర్మాణ దారులందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు . బిల్డర్ అసోసియేషన్ వారు చేస్తున్న సమ్మెకు పూర్తి మద్దతిస్తున్నామన్నారు . అసోసియేషన్ వారు చేసే ఈ సమ్మెకు మనమందరమూ మన పనులు బంద్ చేసి సహకరిద్దాము అన్నారు . కావున ఖమ్మం పట్టణములోని మన నిర్మాణాలను నిలుపుదల చేసి సమ్మె చేస్తున్నారు కావున మనం కూడా మన నిర్మాణ పనులు నిలిపివేసి వారికి పూర్తిస్థాయిలో సహకరిద్దాం . సుతారి సంఘాలు ఏకపక్ష నిర్ణయాన్ని పూర్తిగా ఖండిద్దాం . కావున ఇట్టి విషయములో ప్రభుత్వ సంబంధిత అధికారులు , జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించవలసినదిగా కోరారు . ఈ కార్యక్రమంలో చౌడవరపు హర్షవర్ధన్ , నెల్లూరి ఉదయ్ కిరణ్ , మోరంపూడి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరుపై కొత్త బ్రిడ్జి నిర్మాణాన్నివెంటనే చేపట్టాలి

### సిపిఎం జిల్లా నాయకులు శ్రీనివాసరావు

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం మున్నేరుపై కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ మరియు శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ ఇమామ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం మున్నేరు బ్రిడ్జిని నిర్మించాలని కేసీఆర్ ముఖ్యమంత్రి గారు జనవరిలోనే జీవోను విడుదల చేయడం జరిగింది కానీ ఇంత మటుకు పనులు ప్రారంభం కాలేదు వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు అంతేకాకుండా ఖమ్మం సుందరయ్య నగర్ లో గొల్లపాడు కాలువ పనులు సకాలంలో పూర్తి కావడం లేదు. పార్కులు చుట్టూ రోడ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు పార్కు చుట్టూ సిసి రోడ్లు వేయాలని అలాగే మిగిలి ఉన్న గోలపాడు పూర్తి చేయాలని అలాగే 57 సంవత్సరాలు నిండిన వారందరికీ ఆసరా పెన్షన్ అప్లై చేసుకోవడానికి స్లాట్లు తెరవాలని అలా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, తుషాకుల లింగయ్య, పత్తిపాక నాగసులోచన, శీలం వీరబాబు, బండారు వీరబాబు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు నాయిని నరసింహారావు, సారంగి పాపారావు, షేక్ మస్తాన్, గబ్బెటి పుల్లయ్య, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్,మారం జగదీష్ ల ఆదేశం మేరకు గత మూడు రోజులు గా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల అధ్యక్షతన అన్ని ప్రభుత్వ శాఖలలో విస్తృతంగా ఉద్యోగుల సభ్యత్వ నమోదు కొనసాగుతోంది. ఈ సందర్భంగా షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ లు మాట్లాడుతూ సభ్యత్వ నమోదుకు ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనడం జిల్లా చరిత్రలో మొదటి సారి అని అన్నారు.అన్ని శాఖలలో ఉన్న ఉద్యోగులు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు తీసుకోవడం పట్ల సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు లో అన్ని యూనిట్,ఫోరమ్ ల అధ్యక్ష,కార్యదర్శులు మరియు జిల్లా బాద్యులు, టౌన్ అధ్యక్ష,కార్యదర్శులు బాధ్యతగా తీసుకుని సభ్యత్వ నమోదుకు సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదును విజయవంతం గా నిర్వహిస్తున్న యూనిట్ ,ఫోరమ్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసిన జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్. ఈ కార్యక్రమం విజయ వంతం గా నిర్వహించటానికి కృషి చేస్తున్న జిల్లా కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను ,రాష్ట్ర కార్యదర్శి జీ ఎస్ ప్రసాద్ రావు ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ,ఉపాధ్యక్షులు ఎండీ మజీద్ ,కోశాధికారి భాగం పవన్ ,మహిళ విభాగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాబాసు జ్యోతి ,ఈ స్వప్న , టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నాగుల్ మీరా ,కట్టా నవీన్ ,సాయి శిరిణ్మయి , సూర్యం ,వెంకట్రెడ్డి ,నిర్మల ,లవన్ ,రవీందర్ ,స్వప్న ,రాజేష్ ,సుదర్శన్ ,మల్లారెడ్డి ,వజీరుద్దీన్ ,సవర్జన్ పాల్ ,విజయ్ ప్రకాష్ ,కృష్ణ ,అన్ని ఫోరమ్ ల అధ్యక్ష కార్యదర్శులకు జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ అభినందనలు తెలిపారు.



## బడా కార్పొరేట్ కంపెనీలకు సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం : ఆర్ జనార్ధన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం నగరం లెనిన్ నగర్ లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాల యంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ 2016 లో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేయడం దేశ ప్రయోజనాల కోసమే అని చెప్పి, దోచుకున్న,దాచుకున్న నల్లధనాన్ని వెలికితీయడం కోసమే అని మోడీ చెప్పారని అన్నారు.కానీ ఆ నోట్లను మార్పిడి చేసుకోవడం కోసం కార్మికులు,కర్షకులు, సామాన్య ప్రజలు పడరాని ఇబ్బంది పడ్డారని, కానీ పెద్ద నోట్ల రద్దుతో లబ్ధి పొందింది మాత్రం బడా కార్పొరేట్ శక్తులు, సంపన్న వర్గాలు మాత్రమేనని ఆచరణలో మనకు రుజువు అయిందని అన్నారు. రానున్న కాలంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రధానంగా లక్షలాది మందిగా ఉన్న అసంఘటిత కార్మిక రంగాన్ని ఐక్యం చేస్తూ,వారు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యల పై పోరాడటానికి సన్నద్ధ మై ముందుకు సాగుతుందాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న జిల్లా నాయకులు దాట్ల వీరస్వామి, గోపి రవి,ఎం ఉప్పలయ్య, బ్రహ్మచారి, కే మధు, జాన్ రెడ్డి, పోకల వెంకన్న పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, మే 20, కెరటం న్యూస్**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల ఆనందోత్సాహాల మధ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. నా మీద అభిమానంతో జర్నలిస్టుల దేవాలయమైన ప్రెస్ క్లబ్ లో జన్మదిన వేడుకలు ఏర్పాటు చేసినందుకు జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ వేదికగా జర్నలిస్టుల సంక్షేమమే ద్యేయంగా పాటుపడుతూ.. ఆపదలో ఉన్న జర్నలిస్టులకు అండగా ఉంటూ ఎల్లవేళలా వారి సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న టియుడబ్ల్యూజే(టీజేఎఫ్)యూనియన్ లో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారి నాయకత్వంలో జిల్లా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ సహకారంతో జర్నలిస్టులందరికీ ఖమ్మం నగరంలో ఇండ్ల స్థలాలు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇలానే ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా జర్నలిస్టు సోదరులు ఐకమత్యంతో ఉండాలని కోరారు.

## తల్లాడ మండలం లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర

### బిల్లుపాడు, వెంగన్నపేట, మిట్టపల్లి గ్రామాల్లో పలు కుటుంబలాను పరామర్శించిన :ఎమ్మెల్యే సండ్ర వేముల. పుల్లయ్య భౌతిక గాయాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు హార్పించిన: ఎమ్మెల్యే సండ్ర

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

బిల్లుపాడు పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో వేముల. పుల్లయ్య గత కొంత కాలం అనారోగ్యం తో బాధపడుతూ ఈరోజు చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు వేముల. పుల్లయ్య గారి భౌతిక గాయాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు హార్పించారు. వారి కుమారులు వేముల. గోవింద్, శ్రీనివాస్, వెంకట నారాయణ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినారు. మాజీ సర్పంచ్ తొండపు. రాఘవయ్య కుటుంబన్ని పరామర్శించిన: ఎమ్మెల్యే సండ్ర వెంగన్న పేట గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో తొండపు. రాఘవయ్య గారు చనిపోయారు.ఈరోజు వారి కుటుంబన్ని పరామర్శించి, వారి కుమారులు రామారావు, బాబురావు కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిట్టపల్లి గ్రామానికి చెందిన తూము. చిట్టెమ్మది శనివారం సంవత్సరిక కార్యక్రమం



జరిగింది. ఈ కార్యక్రమం కు ఎమ్మెల్యే సండ్ర. వెంకట వీరయ్య గారు హాజరై చిట్టెమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హార్పించారు. వారి కుమారుడు అర్జున్ రావు కు ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీఎంఎస్ చైర్మన్ రాయల. వెంకట శేషగిరి రావు, ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు, బి.ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు వైఎస్.. నేడు భట్టి

**మే 18న అస్వస్థత గురవ్వడం యాధృచ్చికమే**

**ప్రజల కష్టాలను వైఎస్ లానే భట్టి కూడా నేరుగా తెలుసుకుంటున్నారు**

**భట్టి విక్రమార్క త్వరగా కోలుకోవాలి**

**పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా నుండి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టిన విషయం అందరికి తెలిసిందే. అయితే తీవ్ర ఎండలు దృష్ట్యా మల్లు భట్టి విక్రమార్క అస్వస్థతకు గురి కావడంతో డాక్టర్లు సలహా మేరకు భట్టి విక్రమార్క పాదయాత్ర స్వల్ప విరామం ఇచ్చారు. ఆయన త్వరగా కోలుకోని తిరిగి ప్రజల్లోకి రావాలని కోరుకుంటూ శనివారం ఖమ్మం నగర కాంగ్రెస్ ఆధ్యర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా నగరంలో 9వ డివిజన్ రోటరీ నగర్ లో రాజరాజేశ్వరి గుడిలో డివిజన్ అధ్యక్షులు దొడ్డా ప్రవీణ్, ఐదో డివిజన్ లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతి



చంద్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సతీమణి హిందూమతి మాట్లాడుతూ..నిరంతర శ్రామికుడు ప్రజల కోసం పరితపించే మనిషి ప్రజల మధ్య



తిరుగుతూ ఉన్న భట్టి విక్రమార్క అస్వస్థతకు గురికావడం బాధాకరమని అన్నారు. భగవంతుడు వారికి ఆయురారోగ్యలు ప్రసాదించాలని త్వరగా కోలుకుని ప్రజల మధ్య కు రావాలని భగవంతుని కోరుతున్నట్టు తెలిపారు. అంతే కాకుండా చర్చిలలో, మజీద్ లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండో డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు వారి సతీమణి శారద ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఏలూరి రజిని దొడ్డ నాగమణి కొంటెముకల హైమావతి రఘునాధపాలెం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంటెముక్కల నాగేశ్వర్ రావు ఖానాపురం హవేలీ ఇంచార్జ్ కిలారు అనిల్ 9వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ చావా హనుమంతరావు 9వ రోజు ఇంచార్జ్ రావులపాటి నిఖిల్ సంతోష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమల సత్యంబాబు అజయ్ బాబు గోపి ఖమ్మం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరు రవికుమార్ సాయి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.